మొక్కలు నాటడమే కాదు.. వాటిని సంరక్షించండి...

మండల న్యాయ సేవాసంస్థ చైర్మన్ సీనియర్ సివిల్ జడ్జి అరుణశ్రీ

విశాలాంధ్ర-బొబ్బిలి: పర్యావరణ పరిరక్షణకు సమాజం లో ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణకు సమాజంలో ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని మండల న్యాయ సేవాసంస్థ చైర్మన్ సీనియర్ సివిల్ జడ్జి అరుణశ్రీ పిలుపు నిచ్చారు. బుధవారం మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్ సీనియర్ సివిల్ జడ్జి అరుణశ్రీ ఆధ్వర్యంలో కోర్టు ప్రాంగణంలో మొక్కలునాటారు. కార్యక్రమంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం రోహిణీ రావు,బార్ అసోసియేషన్ అధ్యక్షులు పి మురళీమోహన్ కుమార్, సభ్యులు మంతెన సింహాచలం, సిహెచ్ ఎల్వి ప్రసన్నకుమార్, కోర్టు సూపర్డెంట్ అధికారి అల్లు ప్రభాకర్ రావు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయండి

డీఎస్పీ శ్రీనివాసరావు

విశాలాంధ్ర-బొబ్బిలి: మొక్కలు నాటి వాటిని చెట్లుగా పెంచి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని డీఎస్పీ శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ దినోత్సవ సందర్భంగా బొబ్బిలి రోటరీ క్లబ్ అధ్యక్షులు జె సి రాజు ఆధ్వర్యంలో మొక్కలు పంపిణీ నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈసందర్భంగా రోటరీ ప్రతినిధులు జెసి రాజు, శ్రీనివాసన్, శ్రీహరీలు పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం కావాలని కోరుతూ మొక్కను అందించి సిబ్బందికి మొక్కలు పంపిణీ చేశారు. రోటరీ అధ్యక్షులు జెసి రాజు మాట్లాడుతూ అంత ర్జాతీయ రోటరీ సంస్థ పర్యావరణ పరి రక్షణకు అధిక ప్రాధాన్యత నిస్తుందని ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని పిలుపు నిచ్చారు. మానవ మనుగడను పర్యా వరణంపై ఆధారపడి వుందని దాని పరిరక్షణకు జాగర్తలు తీసుకోకపోతే భూమి పై ఉన్న జీవకోటి ప్రాణులు తీవ్రమైన రకరకాల రోగాలబారిన పడుతు న్నారని అన్నారు. అనంతరంఎన్ అర్ ఐ హాస్పిటల్ పార్కింగ్ ఆవరణంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇద్దరు ఎమ్మెల్యేలకు మండల నేతల శుభాకాంక్షలు

విశాలాంధ్ర-జామి: నూతనంగా ఎన్నికైన గజపతినగరం, ఎస్.కోట ఎమ్మెల్యేలు కొండపల్లి శ్రీనివాస్, కోళ్ళ లలిత కుమారిలను స్థానిక గజపతి నగరం నియోజకవర్గ పరిధిలోని మండల తెలుగు దేశం పార్టీ నాయకులంతా బుధవారం కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. మండల పార్టీ అధ్యక్షుడు పోలుపర్తి స్వామి నాయుడు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు నూతన ఎమ్మెల్యేలకు పూల బొకేలను ఇచ్చి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. మండలాన్ని అభివృద్ధి చేసేందుకు సహకారం అందించాలని కోరారు. ఎమ్మెల్యేలను కలిసిన వారిలో ధనియాల పైడిరాజు, ఎన్నింటి అప్పలరాజు, ముకుంద శ్రీను, కొత్తలి సూర్యారావు, ఇతర నాయకులు ఉన్నారు.

ప్రజా తీర్పును శిరసా వహిస్తాం : చిన్నశ్రీను

విశాలాంధ్ర-విజయనగరం: ఎన్నికలు ఫలితాలు నిరాశ పరిచాయనీ, అయితే ప్రజల తీర్పును శిరసా వహిస్తామని వైసిపి ఉత్తరాంధ్ర డిప్యూటీ రీజినల్ కో ఆర్డినేటర్, ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు తెలిపారు. విజయనగరం లో తన స్వగృహంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో గెలిచిన కూటమి అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు మనోభావాలకు అనుగుణంగా గెలిచిన అభ్యర్థులు నడుచుకుంటారనే ఆకాంక్ష వ్యక్తం చేశారు. గెలిచిన అభ్యర్థులకు జిల్లా పరిషత్ తరుపున పూర్తి సహకారం అందిస్తామన్నారు. వైసీపీ ప్రభుత్వ పాలన లో లోపాలను తాము తెలుసుకుంటామని తెలిపారు. ఉమ్మడి విజయనగరం జిల్లాలో ఐదు ఏళ్ళలో అనేక హామీలు నెరవేర్చడం జరిగిందన్నారు. రాబోయే ఐదు ఏళ్ళ కూడా గెలిచినా అభ్యర్థులు వారి హామీలు నెరవేరుస్తారు అని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ ఎన్నికల్లో వైసీపీ తరుపున కష్టపడిన ప్రతీ నాయకునికి, కార్యకర్తకి కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే కాలంలో ఉమ్మడి విజయనగరం జిల్లాలో నాయకులకు, కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామన్నారు. వచ్చే ఐదేళ్ళు ప్రజల సమస్యలు మీద ఎప్పటిలాగే పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. వైసిపి నాయకులు, కార్యకర్తలు అధైర్య పడవద్దు అని విజ్ఞప్తి చేశారు. మళ్ళీ కలిసికట్టుగా అందరం పార్టీ కోసం పనిచేద్దామన్నారు.

గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర-నెల్లిమర్ల: ఉమ్మడి విజయనగరం జిల్లాలోని మహాత్మ జ్యోతిబా పూలె బిసి సంక్షేమ గురుకుల పాఠశాలలో 6,7,8,9 తరగతులలో వివిధ కేటగిరీలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి ఆన్లైన్ లో చేసుకోవాలని కన్వీనర్ ప్రిన్సిపాల్ సిహెచ్ రమా మోహిణి కోరారు. బుధవారం ఆమె నెల్లిమర్లలో విలేకరులతో మాట్లాడారు. అర్హులైన విద్యార్థులు జూన్ 5వ తేదీ నుంచి 15 వరకు https//mjpapbcwreis.apcfss.in ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రవేశ పరీక్ష ఈనెల 25న నిర్వహించనున్నట్లు చెప్పారు. విద్యార్థులు ఇంతవరకూ స్టేట్ సిలబస్ లో ఇంగ్లీషు మీడియం చదవి ఉండి తల్లిదండ్రుల ఏడాది రూ.లక్ష మించని వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఉమ్మడి విజయనగరం బాలికల గురుకుల పాఠశాలలు నెల్లిమర్ల, గంట్యాడ, బాలుర గురుకుల పాఠ శాలలు నెల్లిమర్ల, కొత్తవలస వద్ద గల జమ్మాదేవిపేట, జమ్మునారాయణ పురం, కోరపు కొత్తవలస, కారాడ, కురుపాంలో సీట్లకోసం దరఖాస్తు చేసుకోవాలని కోరారు. వివరాలకు ఆయా పాఠశాలలను సంప్రదించాలని సూచించారు.

విరివిగా చెట్లు పెంచుదాం..పర్యావరణాన్ని కాపాడదాం

విశాలాంధ్ర-శృంగవరపుకోట : పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఎస్.కోట జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి కుమారి సబ్బవరపు వాణి ఆదేశాల మేరకు కోర్టు ఆవరణలో బుధవారం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమాన్ని సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ జి.అప్పలనాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు విరివిగా చెట్లు పెంచి పర్యావరణాన్ని కాపాడుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోర్టు సూపరింటెండెంట్ వి.సంపత్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు జి.సూరి దేముడు, బి.సత్యన్నారాయణ, గ్రంథాలయ కార్యదర్శి ఆర్.సత్యన్నారాయణ, జియో వ్యవస్థాపకుడు బి.రామకృష్ణ, బి.వి.యస్.రామారావు తదితర న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ బాధ్యత అందరిదీ..

విశాలాంధ్ర-బాడంగి: పర్యావరణ పరిరక్షణ బాధ్యత అందరిపై ఉందని రేజరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జివిఎస్ ఎస్మూర్తి అన్నారు. పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భం గా పాఠశాల ఆవరణలో బుధవారం ఆయన మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలను పెంచడం దిన చర్యలో భాగంగా చేసుకోవాలన్నారు. ప్రతి ఏడాది ఎండల తాకిడి ఎక్కువ అవుతుందన్నారు. దీనికి నివారణ పర్యావరణ పరిరక్షణ మార్గమన్నారు.ముఖ్యాముగా విద్యార్థులు మొక్కలను పెంచడం అలవాటు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా పలు పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారంతా పర్యావరణ పరిరక్షణపై పలు సూచనలు విద్యార్థులు తెలియచేసారు.

ఎన్డీఏ కూటమి అభ్యర్థి కలిశెట్టి అప్పలనాయుడ్ని అభినందిస్తున్న టిడిపి జనసైనికులు



విశాలాంధ్ర-చీపురుపల్లి : బుధవారం విజయనగరం జిల్లా ఎన్డీఏ కూటమి టీడీపీ పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పల నాయుడు అఖండ మెజార్టీతో ఘనవిజయం సాధించిన సందర్భాన్ని పురస్కరించి చీపురుపల్లి జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ విసినిగిరి శ్రీనివాసరావు టీడీపి నాయకులు కొండ్రు లక్ష్మణ్ రేగాన రామారావు రేగాన అప్పలనాయుడు దిండి వెంకటరావు జనసేన శంకర్ కర్నపు కనకరాజు పట్నాన సురేష్ తదితరులు కలిశెట్టి అప్పలనాయుడు నీ కలసి శాలువాతో పూలమాలలతో సత్కరించి కృతజ్ఞత అభినందనలు తెలియజేశారు.

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా కృషిచేస్తా...

ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్





విశాలాంధ్ర-రాజాం : రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ ఎమ్మెల్యే గా గెలిచిన తరువాత మొదటిసారి రాజాం కు వచ్చిన సందర్భంగా తెదేపా నాయకులు కార్యకర్తలు అభిమానులు అంబేద్కర్ జంక్షన్ వద్ద ఘన స్వాగతం పలికారు.ముందుగా కోండ్రు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం రాజాం శ్యాంపురం టీడీపీ క్యాంపు కార్యాలయం కు విచ్చేసిన తెలుగుదేశం పార్టీ. జనసేన. బిజెపీ నాయకులు కార్యకర్తలు అభిమానులకు.ప్రజలకు అభివాదం చేసారు.పలువురు ప్రముఖులు కోండ్రు కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ నియోజక వర్గం ప్రజలకు కృతజ్ఞతలు తెలిపుతూ తెలుగుదేశం పార్టీ గెలుపుకు అంకిత భావం, నిబద్ధత, ధైర్యంతో నిండిన పార్టీ శ్రేణులు ప్రధాన కారణమని శ్లాఘించారు, పార్టీ శ్రేణులు అన్ని ఇబ్బందులు ఒర్చుకొని పార్టీ భారాన్ని మోసి గెలుపుకు పునాది అయ్యారన్నారు.సమాజంలో ఆర్థిక వ్యత్యాసాలకు, సాంఘిక అసమానతలకు గురవుతున్న బడుగు బలహీనవర్గాలకు అండగా నిలబడ్డ పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు.రాజాం నియోజకవర్గం అయిదేళ్ల వైసీపీ పాలనలో చెదలు పట్టాయన్నారు.దయనీయ స్థితిలో ఉన్నరోడ్ల రూపురేఖలను మార్చడమే కాకుండా నియోజకవర్గంను రాష్ట్రంలోనే గుర్తింపు వచ్చేవిధంగా చేస్తామన్నారు. అత్యధిక మెజారిటీతో గెలిపించి తనకు మరింత బాధ్యతను ఇచ్చిన ప్రజల ఆకాంక్షను నెరవేర్చి నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంగా కృషిచేస్తానన్నారు.

ఈవిఎంలు తరలింపు

విశాలాంధ్ర-విజయనగరం: ఎన్నికల లెక్కింపు ప్రక్రియ పూర్తి కావడంతో, ఈవిఎంలు, పోస్టల్ బ్యాలెట్లను గోదాములకు తరలించారు. ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారుల పర్యవేక్షణలో బుధవారం ఉదయం ఈ ప్రక్రియ నిర్వహించారు. నెల్లిమర్ల ఈవిఎం గోదాముల్లో ఒక్కో నియోజకవర్గానికి రెండు గదులను సిద్ధం చేసి, పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలకు వినియోగించిన ఈవిఎం మిషన్లను వేర్వేరుగా భద్రపరిచారు. కట్టుదిట్టమైన భద్రత నడుమ ఈవిఎంలను లెండి, జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలల నుంచి గోదాములకు తరలించారు. అదేవిధంగా పోస్టల్ బ్యాలెట్ను కూడా జిల్లా ట్రెజరీ స్ట్రాంగ్ రూముకు తరలించి భద్రపరిచారు. ఈ ప్రక్రియలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అశోక్ బంగ్లాలో సందడే సందడే...

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్ : విజయనగరం శాసనసభ్యులుగా తెలుగు దేశం పార్టీ అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు 57,729 భారీ మెజారిటీతో గెలుపొందిన నేపథ్యంలో, విజయనగరం నియోజకవర్గంలో ఉన్న నాయకులు, కార్యకర్తలు, ప్రజలందరూ అశోక్ బంగ్లాకు చేరుకొని ,పూలదండలు, బొకేలు, సాలువాలతో ఘనంగా అదితి గజపతిరాజు ను సత్కరించారు. బంగ్లాలో పండగ వాతావరణం నెలకొంది. అదితి గజపతిరాజు గెలుపుతో అభిమానులలో కొత్త ఉత్సాహం కనిపించింది.

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరి బాధ్యత

ఆశయ యూత్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు రెడ్డి రమణ

విశాలాంధ్ర-చీపురుపల్లి: చీపురుపల్లి జి.బి.ఆర్. ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజ్ ఆవరణలో ప్రపంచపర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాట్టే కార్యక్రమం చేపట్టారు. ఆశయ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ప్రపం చ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రపంచ. ధేశాలలో వుండే జనాభాకు ప్రపంచ పర్యావరణ దినోత్సవం 2024 సంవత్సరం థీమ్ 'భూ పునరుద్ధరణ, ఎడారీకరణ కరువు స్థితిస్థాపకత'. అనే నినాదంతో ప్రజలు పనిచేయాలి "మా భూమి, మా భవిష్యత్తు... మేము జనరేషన్ పునరుద్ధరణ' కోసం 2024 ప్రపంచ పర్యావరణ దినోత్సవం అని అన్నారు. ఆశయ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు రెడ్డి రమణ మాట్లాడుతూ. ప్రతి ఒకరు వ్యక్తి ప్లాస్టిక్ నివారణాకు కృషిచేయాలని నీటి కాలుష్యం కాకుండా భూమి ని కాపాడుకోవాలని,మొక్కలు నాట్టడడం ద్వారా కాలుష్యం నివారణ చేయాలని ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయవద్దు ప్రతి ఒకరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ప్రతి ఒకరు ఇంటి వద్ద మొక్కలు నాట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో. ఆశయ సంస్థ సభ్యులు రమణ, సాయి, సంధ్య పాల్గొన్నారు.

కోలాహలంగా కోళ్ల నివాసం

కోళ్ల గెలుపునకు పలువురు శుభాకాంక్షలు

విశాలాంధ్ర-లక్కవరపుకోట: మండల కేంద్రంలోని తాజా ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి నివాసం ప్రాంగణం అంతా బుధవారం తాజా ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారికి నియోజకవర్గం ఐదు మండలాల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, భారీ ఎత్తున తరలివచ్చి స్వీట్లు పంచుకొని కోళ్ల లలిత కుమారికి ఎమ్మెల్యేగా గెలుపొందిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆనందంతో ఎమ్మెల్యే నివాస ప్రాంగణమంత ధ్యానం కోలాహలంగా కనిపించారు. ఎమ్మెల్యే లలిత కుమారికి శుభాకాంక్షలు తెలియజేయడానికి వచ్చిన ప్రజానికం కార్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాలతో తరలి రావడంతో లక్కవరపుకోట మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం నుంచి కోళ్ల ఇంటి వరకు సుమారు రెండు గంటల వరకు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడ్డది లక్కవరపుకోట పోలీసులు ట్రాఫిక్ నియంత్రించి రాకపోకులకు ఇబ్బందులు లేకుండా క్లియర్ చేశారు.

ఎన్ఎంఎంఎస్ కి అరసాడ హైస్కూల్ విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర-వంగర : మండలంలో అరసాడ జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు ఎన్ఎంఎంఎస్ కి ఎంపికయ్యారు. ఈ మేరకు హెచ్ఎం ఈ విషయాన్ని తెలిపారు. పాఠశాల విద్యార్థులు మా న్యం హర్ష వర్ధన్, లచ్చు బుక్త లోకేశ్వరి లు ఎంపికయ్యారు.వీరివురు ఎంపికైనందున అరసాడ హై స్కూల్ హెచ్ ఎం,ఉపాధ్యాయులు వారిని అభినందించారు.

ఘనంగా 52వ ప్రపంచ పర్యావరణ దినోత్సవం

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ఎస్.కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో 52వ ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి హెచ్ కేశవరావు అధ్యక్షత వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించి జీవజాలాన్ని రక్షించుకోవలసిన గురుతురమైన బాధ్యత మానవాళిపై ఉందని, అదే విధంగా అడవులు నదీజలాలు సరస్సులు పర్వతాలను సమ తూకంగా రక్షించుకొన్నప్పుడే మానవ మనుగడ సుదీర్ఘకాలం కొనసాగుతుందని చెప్పారు. పారిశ్రామిక కాలుష్యం, గనులు తవ్వకం, భారీ ప్రాజెక్టు నిర్మాణం పట్టణీకరణ, ఆధునిక జీవన సౌకర్యాల మూలంగా పర్యావరణానికి ప్రమాదం వాటిల్లుతుందని తెలి పారు. ప్రకృతితో స్నేహం గా ఉంటూ పరిరక్షిస్తూ మానవ అవసరాలు తీర్చు కోవాలని సూచించారు. ప్రకృతిని విధ్వంసం చేస్తే మానవజాతి అంతమవుతుందని చెప్పారు. కళాశాల ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి.ఈరన్న మాట్లాడు తూ మొక్కల పెంపకం, అడవుల పర్యవేక్షణ ద్వారా పర్యావరణాన్ని కాపాడు కోవాలని పిలుపునిచ్చారు. ప్రకృతిలో మానవ జీవితం ముడిపడి ఉందని, ఆ బంధాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని లేకుంటే మనిషి స్వచ్ఛమైన జీవితం నాశనం అవుతుందని ఆవరణ వ్యవస్థను కాపాడాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ ఆర్ శ్రీలక్ష్మి, ఏపీఎస్ఎస్డిసి కోఆర్డినేటర్ కె.భాస్కరరావు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుకుందాం

విశాలాంధ్ర-లక్కవరపుకోట: మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుకుందాం అని ఎంఈఓ లు సిహెచ్ కూర్మారావు, జి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో మొక్కలు నాటి ర్యాలీ నిర్వహించిన సందర్భంగా ఎంఈఓ సిహెచ్ కూర్మా రావు మాట్లాడుతూ మొక్కలు నాటి వాటిని సంరక్షించి వృక్షాలుగా పెంచే బాధ్యత అందరిపైనా ఉందని వృక్షాలు వలన చాలా లాభాలు ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పశు వైద్య కళాశాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం

విశాలాంధ్ర-గరివిడి: స్థానిక పశు వైద్య కళాశాల, గరివిడి నందు బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం కళాశాల అసోసియేట్ డీన్ డా. మక్కెన శ్రీను వారి అధ్యక్షతన జరుపబడినది. వారు ఈ సంవత్సరం అంశం ను ఉద్దేశించి మాట్లాడుతూ భూమి పునరుద్ధరణ, ఎడారీకరణ కరువును తట్టుకునె శక్తికొరకు పర్యావరణాన్ని కాపాడాల్సిన ఆవశ్యకతను వివరించారు. పర్యావరణం ఆర్థిక వ్యవస్థ యొక్క శ్రేయస్సు కొరకు సహజ వనరులను కాపాడటం, గ్లోబల్ వార్మింగ్ పెరుగుదల నియంత్రణ కొరకు కళాశాల ప్రాంగణం నందు గల ప్లాస్టిక్ వ్యర్థాలను విద్యార్థిని విద్యార్థులు సేకరించారు. కార్యక్రమంలో కళాశాల జాతీయ సేవా పథకం ఆఫీసర్లు డా. బి. ప్రకాశ్ కుమార్, డా. వై. ఆర్. అంబేద్కర్, డా. షేక్ మస్తాన్ బీ కళాశాల బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం



విశాలాంధ్ర-వేపాడ: మండల కేంద్రమైన వేపాడ శివారు బక్క నాయుడు పేటలో గల ఆదర్శ పాంశాలల్లో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్స వం నిర్వహించారు. ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ రావాడ ఈశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు సంబంధించి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.అలాగే మొక్కలు నాటడం,గ్రామాలలో పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను వివరిస్తూ ర్యాలీ నిర్వహించి ప్రజలకు పర్యావరణ పరిరక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తలను సలహాలను సూచనలను అందించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రిన్సిపాల్ సైన్స్ ఉపాధ్యాయుడు మాట్లాడుతూ పర్యావరణ గొప్పతనాన్ని వివరిస్తూ పర్యావరణాన్ని పరిరక్షించవలసిన బాధ్యత అందరిపై ఉందని అందుకు తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

ఒక శ్వాసలా.... పర్యావరణ పరిరక్షణ

విశాలాంధ్ర-భోగాపురం: భూతలాన్నీ మొత్తం శ్మశా నంగా మార్చడానికి సిద్ధపడు తున్న అంశం కాలుష్యం. అణుబాంబులను మించిన విధ్వం సానికి 'సై' అంటూ కాలుష్యం కాలుదువ్వుతోంది. కాలుష్యానికి తీర్థ ప్రసాదాలను నిత్యం అందిస్తున్నది మన మానవజాతి మాత్రమే. కాలుష్యం ప్రతి దేశానికి ఉమ్మడి శత్రువుగా మారింది. మనిషి తన వికృత చేష్టలతో ధరణీమాత నుదుటిపై మరణశాసనాన్ని లిఖిస్తున్నాడు. ఓజోన్ పొర చిత్తు కాగితంలా కాలిపోయి అది మానవాళి మరణానికి ఘంటికలను మ్రోగిస్తుంది. అభివృద్ధి అంచున పచ్చని గ్రామాలన్నీ అస్తిత్వం కోల్పోయి సర్వనాశనమైపోతున్నాయి. మితిమీరిన సెల్ టవర్లనుంచి వెలువడే రేడియోతరంగాలు పిచ్చుకల పాలిట మృత్యు తరంగాలుగా మారి పిచ్చుక జాతి మొత్తం అంతరించి పోయింది. మానవాళి సౌకర్యం కోసం సమస్త జీవరాశి ఒక్కొక్కటిగా కనుమరు గౌపోతుంది. 'పండే భూముల్ని త్రవ్వి పరిశ్రమలు పెడుతున్నావ్... కూడెవడు పండిస్తాడు?' అంటూ ఆక్రోశం చెందిన రైతులు లేవనెత్తిన ప్రశ్నకు ఇప్పటిదాకా జవాబు దొరకలేదు. నాగరికతను నిలబెట్టిన నదులు కాలుష్య కారకాలుగా మారుతున్నాయి. దాశరథి రంగాచార్యులు తన 'జీవనయానం'లో ప్రకృతికి ద్రోహం తలపెట్టగానే మానవజాతి నాశనం అవుతుందని హెచ్చరించారు. గ్లోబల్ వార్మింగ్ తగ్గించు కోవడం కోసం పర్యావరణాన్ని కాపాడుకోవడం మన కర్తవ్యం, మనుగడకు, భవిష్యత్తు తరాలకు ప్రాథమిక అవసరం. మానవాళి పచ్చదనం కోసం ఉద్య మించాలి. పర్యావరణ పరిరక్షణ బాధ్యత, ప్రతి మనిషికి పుట్టుకతోనే ఒక శ్వాసలా మారాలని ఈ సందర్భంగా అశిద్దాం.

పర్యావరణ పరిరక్షణ ర్యాలీ

విశాలాంధ్ర-గరివిడి : ప్రపంచ పర్యావరణం దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, మండల విద్యాశాఖ సిబ్బంది పర్యా వరణ పరిరక్షణ ర్యాలీ ని వివిధ నినాదాలతో నిర్వహించ దమైనది. అనంతరం ప్రతిజ్ఞ చేయించి మొక్కలను నాటడమైంది. భూమిపు నరుద్దరణ, కరువును తట్టుకోవడం వంటి లక్ష్యాలకు అనుగుణంగా పర్యావరణం పై ముఖ్యమైన సమస్యలు గురించి వాతవరణ మార్పు, గ్లోబల్ వార్మింగ్, జీవవైవిధ్య నష్టం గురించి అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు పి.రామారావు, డి.అప్పన్నపాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎం.నిర్మల, శివరాం ఉన్నత పాఠశాల హెచ్.ఎం ఎం.శ్రీనివాసరావు, పాఠశాల ఉపాధ్యాయులు బి.బంగార్రాజు, ఎం.అప్పారావు, వై.వాసుదేవరావు, వై.ఎన్.అప్పలనాయుడు, సిఆర్పిలు, తదితరులు పాల్గొన్నారు.

మానవుల తప్పిదాల వల్ల పర్యావరణానికి ముప్పు..

ప్రిన్సిపల్ డా. ప్రసాద్

విశాలాంధ్ర -రాజాం: ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక జి. ఎమ్. ఆర్. ఐ. టి. ఎన్. ఎస్. ఎస్. యూనిట్ మరియు గ్రీన్ ఈకో క్లబ్ లు పర్యావరణ పరిరక్షణ ర్యాలీ మరియు మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. మానవాళి మనుగడ కోసం భూమిని పునరుద్దించడం, ఎడారీకరణను నిరోధించడం, కరువును తట్టుకొనే శక్తిని పెంపొందించడం ఆవశ్యకమనే ఉద్దేశ్యంతో ఈ సంవత్సరం పర్యావరణ పరిరక్షణ దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా జరుపుకొంటున్నారని కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రిన్సిపాల్ డా. సి.ఎల్. వి. ఆర్. ఎస్. వి. ప్రసాద్ తెలిపారు. మానవులు చేసే తప్పిదాల వల్ల వర్యావరణానికి కలిగే నష్టాలను గురించి తెలియజేసేందుకే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నేడు ప్రపంచం మొత్తం కాలుష్యంతో పోరాడుతోందని, ఈ తీవ్రమైన సమస్యను అధిగమించడానికి ఏకైక మార్గం ప్రపంచవ్యాప్తంగా పర్యావరణాన్ని పచ్చగా మార్చడం, చెట్ల సంరక్షణపై ప్రజల్లో అవగాహన ఉన్నప్పుడే ఇది సాధ్యమవుతుందని, లేకపోతె భవిష్యత్ లో స్వచ్ఛమైన గాలి, నీరు, పండ్లు, వివిధ ధాన్యాలు లభించక పోవచ్చునని ఆవేదన వ్యక్తం చేశారు. కావున పర్యావరణాన్ని కాపాడే భాద్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని తెలిపారు. చాలామంది పర్యావరణ పరిరక్షణ లో భాగంగా మొక్కలు నాటి వదిలేస్తున్నారని, కానీ వాటి సంరక్షణ కూడా చూసుకోవాలని విజ్ఞప్తి చేసారు. అవి భారీ వృక్షాలుగా మారి నప్పుడే మనకు స్వచ్ఛమైన గాలి, మంచి ఆరోగ్యం లభిస్తాయని అన్నారు. అనంతరం పర్యావరణ పరిరక్షణ కొరకు ఏర్పాటు చేసిన ర్యాలీ ని ప్రారంభించారు. జి.ఎమ్. ఆర్. ఐ. టి నుండి డోల పేట చెక్పోస్ట్ వరకు నిర్వహించిన ఈ ర్యాలీ లో ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు చేసిన నినాదాలు ప్రజలను ఆలోచింపజేసాయి. ఈ సందర్భంగా డోల పేట చెక్పోస్ట్ జంక్షన్ లో భారీ మానవ హారం నిర్వహించారు.అనంతరం జి.ఎం.ఆర్.ఐ.టి. లో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో జి.ఎం.ఆర్. వి.ఎఫ్. ఎడ్యుకేషన్ డైరెక్టర్ డా.జె.గిరీష్, ప్రిన్సిపాల్ డా. ప్రసాద్, అసోసియేట్ డీన్లు, అన్ని విభాగాల అధిపతులు పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి వాటిని పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమాలను ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ డా.కె.వి.ఎస్.ప్రసాద్, గ్రీన్ ఎకో క్లబ్ కోఆర్డినేటర్ డా.నాగ రాజేష్, ఫిజికల్ డైరెక్టర్ డా. అరుణ్ కుమార్ పర్యవేక్షణ చేసారు.

రాజమన్నార్ దేవాలయంలో వరుణయాగం

విశాలాంధ్ర-విజయనగరం రూరల్: విజయనగరం పట్టణంలో ని శ్రీమన్నార్ రాజగోపాల స్వామి ఆలయంలో "విశ్వశాంతి పర్జన్యహవనం (వరుణహోమము) బుధవారం నిర్వహించారు. పీసపాటి రామకృష్ణన్, పీసపాటి రామావతారం స్వామి నేతృత్వంలో 12మంది భాగవతోత్తముల సహాయ సహకారములతో, ప్రధాన అర్చకులు ఫణిహారం మణిబాబు విష్వక్సేన పూజ, పుణ్యాహవాచనము, ఋత్విక్ వరుణము ,మండపా వాహనము నిర్వహించారు. లోకకల్యాణార్థము, సమాజశ్రేయస్సుకోసం యాగం నిర్వహించామని తెలిపారు.

శ్రీ కనకమహాలక్ష్మి మానసాదేవి అమ్మవారికి కిమిడి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-చీపురుపల్లి: చీపురుపల్లి అసెంబ్లీ నియోజకవర్గం కూటమి అభ్యర్థిగా పోటీ చేసి భారీ మెజారిటీతో గెలుపొందిన కిమిడి కళా వెంకట్రావు బుధవారం చీపురుపల్లి పట్టణంలో గల శ్రీ శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారు ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం రామలింగాపురం పంచాయతీ పురేయవలస గ్రామ సమీపంలో వెలసిన శ్రీ శ్రీ మానసా దేవి ఆలయమునందు అమ్మవారికి కిమిడి కళా వెంకట్రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం స్థానిక నటరాజ్ రెసిడెన్సి నందు చీపురుపల్లి నియోజకవర్గంలో గల నాలుగు మండలాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు అందరితో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన గెలుపునకు నియోజకవర్గంలో గల కార్యకర్తలు నాయకులు అభినందనలు తెలియజేశారు. స్థానిక నటరాజు రెసిడెన్సి ప్రాంగణము అభిమానుల కోలహాలనుతో నిండిపోయింది. తమ నాయకుడికి అభినందనలు తెలియజేసేందుకు ఉదయం 9 గంటల నుంచి నాలుగు మండలాలకు చెందిన నాయకులు కార్యకర్తలతో పాటు ఇతర మండలాల నుంచి కూడా అభిమానులు భారీగా తరలివచ్చారు. కిమిడి కళా వెంకట్రావు నకు అభివాదం ప్రశంసలు అందజేసేందుకు తరలి వచ్చేనా నాయకులు కార్యకర్తలు అభిమానులతో నటరాజు రెసిడెన్సి ముందు రహదారితోపాటు నటరాజు రెసిడెన్సి ప్రాంగణము కిటకిటలు ఆడినది. ఈ సందర్భంగా కిమిడి కళా వెంకట్రావు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఉన్న సమస్యల పట్ల ప్రత్యేక దృష్టి సాధిస్తానని కార్యకర్తలు అభిమానులకు అందుబాటులో ఉంటానని ఆయన మరొక్కసారి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ విజయనగరం జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున మాజీ ఎమ్మెల్యే గద్దె బాబురావు తెలుగుదేశం పార్టీ చీపురుపల్లి నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ కే త్రిమూర్తులు రాజు, జనసేన పార్టీ ఇంచార్జ్ విసిరిగిరి శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు దన్నాన రామచంద్రుడు కరణం మురళీమోహన్రావు రౌతు పాము నాయుడు రౌతు నారాయణరావుతో రమేష్ నాయుడు పైల బలరాం, తాడే సన్యాసినాయుడు తదితరులు పాల్గొన్నారు.

నెల్లిమర్ల నియోజకవర్గంలో నాలుగు పర్యాయాలు నాలుగు పార్టీలు ప్రాతినిధ్యం



విశాలాంధ్ర-నెల్లిమర్ల : విజయనగరం జిల్లా నెల్లిమర్ల నియోజకవర్గం ఏర్పాటు నుంచి ఇప్పటి వరకూ నాలుగు పర్యా యాలు నిర్వహించిన సాధారణ ఎన్నికలలో నాలుగు వేర్వేరు పార్టీలు ప్రాతినిధ్యం వహించడం విశేషం. 2009లో నెల్లిమర్ల నియోజకవర్గం ఆవిర్భవించింది. 2009 ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీచేసిన బడ్డుకొండ అప్పలనాయుడు గెలుపొందారు. 2014లో టిడిపి అభ్యర్థి పతివాడ నారాయణ స్వామి నాయుడు, 2019లో వైసిపి తరపున పోటీ చేసిన బడ్డుకొండ అప్పలనాయుడు, 2024 ఎన్నికలలో జనసేన అభ్యర్థి లోకం నాగ మాధవి విజయం సాధించారు.

పర్యావరణంపైనే మానవాళి మనుగడ

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సబ్ డిస్ట్రిక్ట్ బ్రాంచ్ ఎంసీ మెంబర్ డి.సూర్యారావు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : మానవాళి మనుగడ పర్యావరణంపై ఆధారపడి ఉందని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సబ్ డిస్ట్రిక్ట్ బ్రాంచ్ ఎంసీ మెంబర్ డి.సూర్యా రావు అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం జూన్ 5 సందర్భంగా ఎస్.కోట పట్టణంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సబ్ డిస్ట్రిక్ట్ ఎస్.కోట బ్రాంచ్, అటవీశాఖ సిబ్బంది మొక్కలు నాటే కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ డిస్ట్రిక్ట్ ఎంసీ మెంబర్ డి. సూర్యారావు మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడటానికి తమ వంతు బాధ్యతగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షణ చేయాలని పిలుపునిచ్చారు. ఎస్.కోట బ్రాంచ్ వైస్ చైర్మన్ ఎ.మల్లేశ్వరరావు మాట్లాడుతూ గ్లోబల్ వార్మింగ్ దుష్పరిణామాన్ని కాపాడాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కోరారు. ఈ కార్యక్రమానికి ఎం సి నెంబరు జోగారావు మాస్టారు, హైస్కూల్ తెలుగు మాస్టారు వి. మల్లేశ్వరరావు, కొత్తూరు నర్సరీ వన సేవకులు కె.ఈశ్వరరావు, రైతు పొట్నూరు వెంకటరమణ, రెడ్ క్రాస్ వాలంటీర్లు డి. మేఘన, లోకేష్, సిహెచ్ గురునాయుడు పాల్గొన్నారు.

ఉపాధి పనుల్లో జరుగుతున్న అవకతవకలపై చర్యలేవి....?

అవనీతికి పాల్పడుతున్న వారిపై తక్షణ చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-తెర్లాం: తెర్లాం మండలం 33 పంచాయితీలలో జరుగుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల్లో కొందరు టెక్నికల్ అసిస్టెంట్లు అవకవకలకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వీరు ప్రజల వద్ద నుంచి అలాగే వేతనదారుల వద్ద నుండి ఒక్కో వ్యక్తి నుండి రూ.100లు తీసుకుంటే.... మరికొన్ని పంచాయితీలలో రూ.50లు తీసుకుంటున్నారు. ఈ టెక్నికల్ అసిస్టెంట్లు నేరుగా ప్రజల వద్ద నుండి వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో ఉపాధి హామీ పథకంలో కోట్ల రూపాయలు అవనీతి జరుగుతున్నట్లు విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఎంత దారుణంగా ఉపాధి హామీ సిబ్బంది వ్యవహరిస్తున్నారంటే, ప్రజలను భయపెట్టి, మభ్య పెట్టి కోట్ల రూపాయలు వసూలు చేసుకుంటుండటమే కాకుండా ఎక్కడో గుట్టుచప్పుడు కాకుండా భూములు రూపంలో మార్చుకుంటే ఈ ఉద్యోగం ఉన్నా ఒకటే, లేకపోయినా ఒకటే. వెలుతురు ఉన్నప్పుడే నాలుగు రాళ్ళు సంపాదించుకోవచ్చని ఉపాధి హామీ కూలీలకు చెబుతున్నారు. ఈ విధంగా కూలీలను మంచి చేసుకుని, గవర్నమెంట్ సొమ్మేకదా, మీకేం పోతుంది, ఒకొక్క వేతనదారుడుకు 1200, 1300, 1100 చొప్పున మస్తర్లు వేసే భాధ్యత టెక్నికల్ అసిస్టెంట్లుగా మా భాధ్యత కదా. మేము భంటాలు కొలసి, కొలతలు వేసి కీపిక్ మీటర్ కు ఇంత అని కొలతల్లో వేయవలసిన భాధ్యత మాదే కదా, మీకేం పోయింది లే మాకు 100లు ఇచ్చినందు వలన మీ ఎకౌంట్ ఖాతాల్లో జమయిన డబ్బులో ఒక 100 ఒక వ్యక్తి వద్ద వసూలు చేసినందున మీకు ఎం నష్టం జరుగుతుంది. గవర్నమెంట్ సొత్తే కదా మీకయిన, మాకయిన. అలాంటప్పుడు మనం మనం కుమ్మక్కయితే గుట్టుచప్పుడు లేకుండా మనపని మనం చేసుకోవచ్చనిఉపాధి హామి వెంతనదారులను నమ్మించి, వారానికి ఒకొక్క పంచాయితీలో వారి జనాభా సంఖ్యను బట్టి 300 మంది ఉంటే 30,000, 400 మంది ఉంటే 40,000, 500 మంది ఉంటే 50,000 శనివారం బంటాలు కొలతలు కొలిసేటప్పుడు మీ ఖాతాల్లో తీసుకున్న డబ్బులు ప్రజల వద్ద నుండి వసూలు చేస్తున్నారు. టెక్నికల్ అసిస్టెంట్లకు అనుకూలమైన మేట్ల ద్వారా పని దగ్గరకు తెప్పించుకుని నగదు రూపంలో టెక్నికల్ అసిస్టెంట్‌లో జేబుల్లోకి వెళున్నాయని ప్రతి వేతనదారులు చర్చించుకుంటున్నారు. గుట్టుచప్పుడు కాకుండా ఖాతాలో డబ్బులు తీసేటప్పుడు 100 కదా నాకేం పోయింది అని ప్రతివారం అందజేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వారానికి 100 ఇస్తే ఒక వ్యక్తి దగ్గర 100 అయితే పంచాయితీలో 3000 మంది ఉంటే వారానికి 3 లక్షలు అందించి నట్లు అయితే , నెలకు సుమారు 12 లక్షల రూపాయిలు టెక్నికల్ అసిస్టెంట్ లో కు అందుతున్నట్లు తెలుస్తున్న విషయాలు. 33 పంచాయితీలలో ఒక సంవత్సరం లో నాలుగు నెలలలో ఉపాధి హామీ వేతనదారులు వద్ద ఎన్ని కోట్లు వసూలు చేస్తున్నారో తెలియని పరిస్థితి.ఇటువంటి వారి పై చర్యలు తీసుకోరా, ఎంతమంది అధికారులు మండలస్థాయిలో ఉన్నారో వారికి కూడా ఈ విషయాలు తెలియవా. తెలిసిన నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారా!.మండలస్థాయి అధికారులు వివరాలు తెలియజేయవలసిన భాధ్యత వారి పైన ఉంది.ఈ విషయంపై గ్రామీణ ఉపాధి హామీ పథకంలో తెర్లాం మండలంలో జరుగుతున్న ఉపాధి హామి అవనీతి పట్ల పేపర్లో వచ్చిన కథనాలను తీసుకుని సెంట్రల్ ఉపాధిహామీ టీం అధికారులు రాష్ట్ర, జిల్లా ఉపాధి హామీ అధికారులు, విజయనగరం జిల్లా ఉపాధి హామీ అధికారులతో కలుపుకుని గుట్టుచప్పుడు లేకుండా ఉపాధిహామీ పనిచేస్తున్నట్లు వేతనదారులు వద్ద ఎంక్వైరీ నిర్వహించినట్లు

అయితే పైన పేర్కొన్న విషయాలు వెలుగులోకి వచ్చి, అవనీతి బట్టబయలు అవుతుందని ప్రజలు కోరుకుంటున్నారు. ఉపాధి హామీ అధికారులు పని పెట్టిన చెరువుల్లో మండలం మొత్తం మీద ఎక్కడికక్కడ జేసిబి లతో త్రవ్వి ట్రాక్టర్లతో ఒకొక్క ట్రాక్టర్ కు 400 నుంచి 500 వరకు ఒకొక్క చెరువుల్లో మట్టి తవ్వి గ్రామంలో ఎక్కడికక్కడ బడా వ్యాపారస్తులకు రియలస్టేట్‌దారులకు మట్టి అమ్ముకున్న ఉపాధి హామీ అధికారులు పనిపెట్టిన చెరువుల్లో ఇలా జరుగుతున్నా పట్టించుకున్న దాఖలాలు లేవు. మరి ఈ చెరువుల్లో బంటాలు కోలిసేటప్పుడు మనుష్యులు పనిచేసేటప్పుడు కొలతలు ఎలా చూపిస్తారో తెలియని పరిస్థితి. ప్రభుత్వం నుంచి హెచ్చరికలు ఉన్నప్పటికీ, ప్రభుత్వం సొత్తుకు తూట్లు పొడటం ఎంతవరకు సమంజసం. ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ల దగ్గర బ్యాంకుల ద్వారా టై అప్ అయ్యి నెట్ బ్యాంకింగ్ ద్వారా వారి వద్ద నుంచి బయోమెట్రిక్ తీసుకుని, వేతనదారులకు కొన్ని గ్రామాల్లో వారే డబ్బులు లావాదేవీలు వేతనదారులకు చెల్లిస్తున్నట్లు ప్రజలు అంటున్నారు. పై అధికారులు ఈ అవనీతిపై నిజాలు పత్రికల ద్వారా ప్రజలకు తెలిజేయాలని, ఇలాంటి అవనీతి వారిపై చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఈ ఉపాధి హామీ అవనీతి పై తెర్లాం ఏపిఓ సుశీల మండల అధికారి ని వివరాలు తెలపమని కోరగా మౌనం వహించడం లో అంతరాయం ఏమిటో తెలియడం లేదు.